# లక్ష్మమ్మకథ - పాటకపదము

ఓ తల్లి వినవమ్మా - ఓ తల్లి వినుమా
ఓ తల్లి వినవమ్మా - తల్లి మాలక్ష్మి
శ్రీరామరామా!

దేవలోకానికి - మాలక్ష్మి నీవు
నరలోకానికి - వరలక్ష్మి నీవు
నువ్వుపుట్టకముందు - ఏమున్నదమ్మా
కన్నతల్లి కనకమ్మ - తండ్రి ముసలయ్య
తాత వక్కారెడ్డి - అవ్వ బానమ్మ
బామల్ల పెల్లికే నువుకలిగినావే (బాహ్మణులు)
లచ్చుమమ్మా

శుక్రవారంనాడు చక్కనిదేవి
ఓయితల్లి!
అయిదుగురు అన్నాలతోడ బుట్టినావా
లక్ష్మమ్మా!

ఒక అన్న కోటయ్య అన్న చంద్రయ్య
ఒక అన్న రామన్న అన్న రంగన్న
అందరికీ చిన్నోడు చిన్న చంద్రన్న
చంద్రన్న మొనకాని నిప్పుపుట్టినావే!
లక్ష్మమ్మా

వ|| పెరిగి పెద్దదయి పురుడు పోయమని అన్నల్ని
అడిగితే వారి సమాధానములు ఏమంటున్నాది
లచ్చుమమ్మా||

దండములు దండములు ఓ అన్నలారా
పురుడిందుపోయరా అన్న కోటన్నా
నీకు దండములూ

కోటయ్యా ఏమంటున్నాడమ్మా!
దండములు దండములు నాచిన్నితల్లి
లక్ష్మమ్మా
నీకు దండాలమ్మా మాచిన్నితల్లీ
తినబోతె మాయింట తిండైనలేదే
కట్టబోతే మాకు వస్త్రాలులేవే
నీకీడ పురుడంటె నేనెట్లుబోతూ!
లచ్చుమమ్మా

రామన్న —

నడిపోడు రామన్న ఏమంటడమ్మా?
ఎక్కడీబాలను నువుగంటివమ్మా?
ఊరివెనక గుంటచెర్వుంది గాదా?
బాలనక్కడబోయి ముట్టేదమన్నా!
చిన్నోడు చంద్రన్న యేమంటడమ్మా?
దండములు దండములు ఓరి అన్నయ్యా!
చెల్లెల్ని చెయిచేత చంపేది యెట్లు
రామరామా!

మనకేమి మోక్షము కలిగేను వినరా
మనకేమి బాధలూ కలిగి కన్నదిరా
రేపైన యెల్లుండి మనకేమి యగునో
అమ్మవారూ మనకు అజ్ఞ పెట్టాదా
ఆడపిల్లన్నాను మన ఆత్మగాదా
ఆడపిల్లనుగొట్ట దోసముర యన్నా !
తిట్టినా అతిఘోరముర యన్నా !
పురుడు పాయ్యామంటె పున్నామిగాదా !

*　　　　*　　　　*

ఈనాడు తాజూచి బాల యుంటుంది
అప్పు వద్దుర యన్న ఆముదా మొద్దే
అన్నకోటన్నా !

నాకుల్లగుంతాలు మీరు దోడండీ
పెద్దన్న రారోరి ప్రేమగలవోడ
పన్నెండు గాతాలు నువ్వుదోడన్నా !
ఇంకేమి మహిమాలు కలిగుంటవన్నా
చెల్లి చెప్పినమాట అన్న విన్నాడా!
ఏడు గజములగుంత తా దోడినాడే
ధనలక్ష్మి మాతల్లి కలిగున్న దాడ
భల్యాణ బొక్కెన్న శానతాసేడు
పద్నాల్గు బొక్కెన్ను దీశాడె తల్లి!

*　　　*　　　*

ఈతకమ్మలగుడి ఉంచకుండ్రిన్న
బంగారుమేడలూ కట్టుండిరన్నా !
రత్నాలుతొట్టెలూ చేయించరన్నా !

కనకమ్మ విచారము——

దూరమిస్తే బిడ్డ దూరమయ్యేను
దగ్గిరిస్తే బిడ్డ దగ్గిరయ్యేను
ఇంట్లోను ఇల్లడం నేను బెడుదూను

కనకమ్మ విచారము—

దూరమిస్తే బిడ్డ దూరమయ్యేను
దగ్గిరిస్తే బిడ్డ దగ్గిరయ్యేను
ఇంట్లోను ఇల్లడం నేను జెడుదూను

*  *  *

ఓతల్లి కనకమ్మ యేమి చింతాలే
కలిగొచ్చెనే తల్లి నాకు జెప్పావే
ఓతల్లి నాకింత తెలజెప్పరాదే॥

కనకమ్మ ఆమాటవిని యేమనందే

“మేనవారికి తల్లి నిన్నిస్తనమ్మా
మేనవారికి లగ్గ మాడిస్తునమ్మా !
లక్ష్మమ్మా !

లక్ష్మమ్మ—

మేనవారీమీద మన్నెత్తి పోతూ
దూరము చుట్రికము మనకు మంచీదే
దూరమియ్యావమ్మ తల్లి కనకమ్మా !
మేనవాళ్లకు యిచ్చే బదులు మాయమ్మా !

మనయూరివెనకాలె పెదబావికద్దూ
అందులో నన్నెయ్యరాదటోయమ్మా.

పంతులు—

మంచిచక్కనికన్నె మాణిక్యమయ్యా
దొరవారూ
ముచ్చటాడుతూవుంటే ముత్యాలురాలూ
పలుకు పలుకూతుంటె ధనరాసు తాను
కులుకుతే మాతల్లి కుంకుమ్మ రాలె
అటువంటి దొరసాని కలిగున్నదయ్యా!

కనకమ్మ—

వచ్చినవారికి యేమిచేసింది అమ్మవారూ?
దండములు దండములు ఓదొరలార!
ఎందుకోసం మీరు వచ్చినారయ్యా?
అట్టిసంగతి నాకు తెలిజెప్పరాదా.

దొరలు—

బంగారుకోటలో బాల ఉన్నాదీ
మేము లగ్గామూడ మేమొచ్చినామే
ఆబాల మాకు యీరమ్మ మీరు.

కనకమ్మ—

మీకు యివ్వాలేము మేమివ్వలేము
ఓ దొరలారా!
బాలాను మీకయితే యిచ్చేది లేదు
మీరొచ్చె తోవంట మళ్ళిపొండయ్యా
ఇంటిలోపల మీరు రాకండి దొరలూ.

లక్ష్మమ్మ—

ఏమాయె మాతల్లి కేమాయెనమ్మా
ఇంత దం డేరాజు లొస్తున్నరమ్మా
నన్ను మనువియ్యదూ యీతల్లి గనకా
నన్ను బాధాపెట్ట జూచేవతల్లి !
నాదారి నేనింక చూచుకుంటానే.

"ఆనంద"